# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 411 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,ఆదివారం.13.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో అధ్వానంగా మారిన ప్రభుత్వ పాఠశాల



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 12

నారాయణపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి సొంత ఊరిలోని ప్రభుత్వ పాఠశాలలో పందుల స్వైరవిహారం నారాయణపేట నియోజకవర్గ ధన్వాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం సరిగ్గా పెట్టడం లేదని విలపిస్తున్న విద్యార్థులు విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తుంటే పక్కనుండే తిరుగుతున్న పందులు మెనూ ప్రకారం వారానికి మూడు కోడి గుడ్లు పెట్టాల్సి ఉండగా, వారంలో ఒకరోజు గుడ్డుకు బదులుగా అరటిపండు ఇస్తున్న వైనం రేవంత్ రెడ్డి సొంత జిల్లా, ఎమ్మెల్యే సొంత ఊరులోనే ఇలాంటి పరిస్థితి ఉన్నా పట్టించుకోవడం లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రుల ఆవేదన

## హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికా కంపెనీలు సీఎం రేవంత్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 12

తెలంగాణ హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికా కంపెనీలు పనిచేస్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చాక ప్రపంచం పూర్తిగా మారిందని సీఎం అన్నారు. అమెరికాతో తెలుగు ప్రజలకు స్నేహపూర్వక బంధం ఎంతో బలమైందన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హోటల్ తాజ్‌కృష్ణలో యు ఎస్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం మాట్లాడుతూ. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు అమెరికన్ల మద్దతు కావాలని కోరారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి రామకృష్ణ. గవాయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ముఖ్యమంత్రి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 12

సుప్రీంకోర్టు ప్రదా న న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, 22 వ స్నాతకోత్సవంలో పాల్గొనడానికి జస్టిస్ గవాయ్ హైదరాబాద్ వచ్చారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో ముఖ్యమంత్రి మర్యాద పూర్వకంగా జస్టిస్ గవాయ్ తో భేటీ అయ్యారు.

## చేవెళ్లహైడ్రా నమ్మకాన్ని కోల్పోయింది ఎం.పీ విశ్వేశ్వర్‌రెడ్డి



హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 12

రేవంత్ సర్కార్ తీసుకువచ్చిన 'హైడ్రా' నమ్మకాన్ని కోల్పోయిందని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. పేదల ఇళ్లను కూల్చేందుకు బుల్డోజర్లు తీసుకొచ్చిన హైడ్రా... ఎంఐఎం నేతల అక్రమణల విషయంలో మాత్రం వెనకడుగు వేస్తున్నారన్నారు. ఎంఐఎంకు హైడ్రా భయపడుతోందని, ముస్లిం ఓట్లకు భయపడుతూ ఒవైసీ బ్రదర్స్‌ను నిరాశపర్చకుండా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని ఆరోపించారు.

# హృదయాన్ని కలచివేసే ప్రజా వ్యథ !

### తెలంగాణలో న్యాయం - పైసలతో ముడి పడుతున్న వైనం..?

### "ధనం లేనివానికి ధర్మం దక్కదు!"

### ఇది ప్రజాస్వామ్యమా....? లేదా రాజరిక రాజ్యమా..?

నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జులై 12:

ములుగు, వాజేడు, వెంకటాపురం, మహబూబాబాద్ ఇవి ప్రజల జీవనగమనానికి అడ్డుగోడలు గోడల్లా మారిన ప్రాంతాలు కాదు, అధికారుల నిర్లక్ష్యానికి, అవినీతికి నిదర్శనంగా నిలిచిన నరకపథాలు. ప్రజలు కలెక్టర్‌కు అర్జీలు పెడతారు, సమస్యలు చెబుతారు, ప్రాణాలు పణంగా పెడతారు – కానీ పని జరగాలంటే ఓ మధ్యవర్తి, ఓ లావాదేవీ, ఓ గాంధీ నోటు తప్పదు.

వేమన పద్యం చెప్పింది కాదు – నేటి తెలంగాణకు అద్దం:

"ధనమున్ వదలదు – ధర్మంబు చూడదు
మనుష్యుడైనను మృగంబై బతికెదడు
కనకంబు కంటే కనికరము గొప్పదయా
తెలిసినవాడు చెడదు సుమతీ!"

ఏం ఉపయోగం ఈ ధర్మబోధ? అధికారుల కళ్లలో కనికరం లేదు.

వెంకటాపురం రైతు ఏడుపు వినిపించదు.

కలెక్టర్ దృష్టికి సమస్యలు చేరేలోపే.. అవినీతి గాలిలో ఎగిరిపోతున్నాయి.

"అర్జీల ఫైళ్లు అధికారుల నిర్లక్ష్యపు నీలి నీడలు..!"

"నా సమస్యను నేను 7సార్లు ప్రజావాణిలో పెట్టాను సార్..!

కానీ ఏ రోజు కలెక్టర్ నా సమస్యకి పరిష్కారం చూపలేదు.

ఓ మాట ."

వెంకటాపురం రైతు కన్నీటితో వేదన.

ఈ రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయం దాకా వెళ్లగలగడం ఒక్కటే గొప్ప కాదు ు

మీ పని జరగాలంటే... డబ్బు, ఒత్తిడి, ప్రభుత్వ అధికారులకు పరిచయం ఉండాలి.

లేదా మీరు పేదవారు, సమస్యల బరువు మోస్తూ తిరగాల్సిందే...!

ప్రజా ధర్మ పార్టీ అధ్యక్షుడు చుంచు కుమార్ తీవ్ర ఆవేదనతో..!

"ఇది ప్రజాస్వామ్యమా.. లేక అవినీతి సమాజమా..?

పాలనలో ఉన్నవారు ప్రాణం లేని ఫైల్ కదలించలేరు.. కానీ

నోట్లు ఉన్నవాడు చెవులు తిరగనివ్వగలడు!

ఇది ప్రజలపై దోపిడీ కాకుండా మరేదీ అని తీవ్రంగా ప్రశ్నించారు."

"అవినీతికి వ్యతిరేకంగా నిలబడి నిజాయితీగా పని చేస్తున్న కొంతమంది అధికారులను

అవినీతి వ్యవస్థ ఒంటరిగా చేసి అణచివేస్తోంది."

ప్రజలే మారాలి – ప్రజలే ప్రశ్నించాలి

మీరు ప్రభుత్వానికి పన్నులు చెల్లించే పౌరులు.

మీరు అధికారుల "వినయభావంతో సేవ చేయాలి" అనే ప్రమాణానికి హక్కుదారులు.



మీరు న్యాయం అడగడమే తప్పు కాదు – అది హక్కు

ప్రజా చైతన్యానికి కాలం ఆసన్నమైంది

"ప్రతి పౌరుడు ప్రశ్నించాలి"

"ప్రతి గ్రామంలో ప్రజాస్వామ్యపు గొంతు వినిపించాలి"

"ప్రతి అర్జీ వెనుక ప్రజా శక్తి నిలవాలి"

"నిజాయితీ అధికారులను నిలబెట్టాలి – అవినీతి అధికారులను నిలదీయాలి"

న్యాయానికి ధనమే ప్రమాణమా?

"పైసలిస్తే పని – లేదంటే ఫైల్ ఎగిరే పని!"

"పేదవాడి సమస్య తక్కువ.. కానీ పట్టించుకునే నైతికత అధికారులకు లేకపోవడం – సమస్య పెద్దది."

"కలెక్టర్‌కి చెప్పినా ప్రయోజనం లేదు. తహసీల్దార్ దగ్గర వెళ్లినా ఎగదురగొట్టే సమాధానమే."

" ఈ అధికారిని పట్టించుకోమంటే.. ఆయన ముందు పెద్ద నోట్లు చూపించాలి!"

ఇదే పరిస్థితి పునరావృత్తమైతే !

1. న్యాయవ్యవస్థ పట్ల నమ్మకం కోల్పోతారు ప్రజలు.
2. ప్రభుత్వంపై వ్యతిరేకత, నిరాశ అధికమవుతుంది.
3. యువతకు నిజాయితీ మార్గం దూరంగా అనిపిస్తుంది.
4. నిజాయితీగా పనిచేయాలనుకునే అధికారులు ఒంటరి పడిపోతారు.

"న్యాయం కోరితే మొహం చిట్లిస్తారు..

పైసలిస్తే పని ముందుకు నడుస్తుందని మొహమాటం లేకుండా సిగ్నల్ ఇస్తారు!"

ఇది తెలంగాణ ప్రజల గుండెలో వేసిన పదునైన పదం. ఇది వ్యథ కాదు – ఉద్యమ పిలుపు.

ఇక నిశ్శబ్దం కాదు

ఇక దిగజారిన పాలనను ప్రశ్నించే కాలం వచ్చింది.

ప్రజల న్యాయపోరాటానికి నాంది పలుకుతుంది

ప్రజా ధర్మ పార్టీ:

"పేదవాడి ఆర్తనాదమే – మా సిద్ధాంతం!"

"ప్రజల బాధకు పరిష్కారం కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధం!"

చుంచు కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు, ప్రజా ధర్మ పార్టీ

# సీఎం రేవంత్ రాష్ట్రంలో ఉండేది తక్కువ ఢిల్లీలో ఎక్కువ

### సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ జపం చేయడం తప్ప పాలన తెలీదు

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్!

హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 12

రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గృహలక్ష్మి పథకాన్ని వెంటనే ప్రారంభించాలంటూ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉండేది తక్కువని.. ఢిల్లీలోనే ఎక్కువగా ఉంటారని వ్యాఖ్యలు చేశారు. చదువుకునే విద్యార్థినులకు ఇస్తానన్న స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే ఆడపిల్ల పెళ్ళికి లక్ష నగదుతో పాటు తులం బంగారం అన్నారని.. ఈ 18 నెలలలో ఎక్కడైనా ఇచ్చారా అని నిలదీశారు..సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ జపం చేయడం తప్ప పాలన తెలీదంటూ విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఉన్నారని అని ఆరోపించారు. సీఎం సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్‌లో అంబులెన్సులలో కనీసం డీజిల్ పోసే పరిస్థితి లేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే రెండు లక్షల కోట్ల అప్పు చేసిందని తెలిపారు. రేషన్ షాప్‌ల్లో ఇస్తున్న సన్న బియ్యంలో 50 శాతం దొడ్డు బియ్యమే అని నిరూపిస్తామన్నారు.



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. ఫ్రీ బస్సు పేరున గ్రామాలకు బస్సులు తగ్గించారని ఫైర్ అయ్యారు. ఈ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వం కాదని.. వెంటపడి పని చేయించుకోవాలని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు.

# విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించిన పివి

(శ్రీసత్యసాయి జిల్లా) :నివాస్ న్యూస్ ప్రతినిధి ఎంతోమంది పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడిన వ్యక్తి భారతరత్న, మాజీ ప్రధాని పివి నరసింహారావు అని ఆయన కుమార్తె, తెలంగాణ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి కొనియాడారు. శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండలంలోని కొడిగేనహళ్లి ఎక్సలెన్స్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పివి నరసింహారావు కాంస్య విగ్రహాన్ని శనివారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాణిదేవి మాట్లాడుతూ పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని పివి నరసింహారావు తపన పడేవారన్నారు. పరిగిలో తన తండ్రి ఏర్పాటు చేసిన కొడిగేనహళ్లి ఎక్సలెన్స్ పాఠశాలలో చదువుకున్న ఎందరో దేశ, విదేశాల్లో అత్యున్నత స్థాయిలో నిలవడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో తాను చదువుకున్న రోజుల్లో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కొడిగినహళ్లి పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులుగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు.

# బీసీ కాలనీ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి సిపిఎం పార్టీ వినతి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. మాగనూరు మండల కేంద్రంలో మాగనూరు నుండి అచ్చంపేట పెగడబండ బీటి రోడ్డు శంకుస్థాపనకు హాజరైనటువంటి శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి కి మాగనూరు గ్రామ బీసీ కాలనీ సమస్యల గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది గత కాంగ్రెస్ ప్రభుత్వం 1988లో 200 పైచిలుకు ఇండ్ల స్థలాలు చిటాయించడం జరిగింది అప్పటినుంచి ఇప్పటివరకు ఆ కాలనీలు ఏలాంటి అభివృద్ధి పనులు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు వర్షాకాలం వచ్చిందంటే విషపురుగులు పాములు ఇళ్లలోకి వచ్చే పరిస్థితి ఉంది గుంతల మయంగా రోడ్డు కాలిబాటతో నడవలేని పరిస్థితి ఉంది చిన్న పిల్లలు ఆడుకోవడానికి బయట తిరిగే పరిస్థితి కూడా లేని దుస్థితి ఉంది కావున కాలనీ ప్రజల సమస్యలు దృష్టిలో ఉంచుకొని ఈ కాలనీకి సిసి రోడ్డు, డ్రైనేజీలను ఏర్పాటు చేసి ప్రజలను వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూర్ ఆంజనేయులు, వాకిటి వెంకటయ్య, శాంతమ్మ, దేవమ్మ, శారదమ్మ ,లక్ష్మి, బొంబాయి రాములు ,కుమ్మరి ఎల్లమ్మ ,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నర్సింలు పుంజనూర్ బాలు నరేష్ సాకేత్ బులిమిని మహేష్ పుంజనూరు మహాదేవ్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మరియు బెట్టింగ్ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## తెలంగాణ.ఉద్యమకారుడు రామలింగం.



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కౌన్సిలింగ్ ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు చేయాలి దేశమంతా ప్రస్తుత రోజుల్లో డ్రగ్స్ మరియు బెట్టింగ్ అంటూ నిత్యం ఏదో ఒక అలజడి సృష్టి వారి యొక్క విజ్ఞాన మేధస్సును సైతం డ్రగ్స్ మరియు బెట్టింగ్ యాప్ లకు అంకితం చేస్తూ జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నారని నిత్యం చూస్తున్నారు లాలించే వయసులో ఆడి పాడే వయసులో ఆలోచనలను అద్భుతమైన వయస్సుతో ముందుకు సాగుతున్న తరుణంలో అనాలోచితమైన నిర్ణయాలతో వెనక్కి బడిపోతున్నాం కారణం యుక్త వయస్సు రాగానే సమాజంలో జరిగే అనర్థాలకు ప్రత్యేక కారణం యువతనే కారణమవుతుంది యుక్త వయస్సులో బెట్టింగ్ యాప్ మరియు డ్రగ్స్ మరియు అమ్మాయిలు ప్రేమ అంటూ పిచ్చివాళ్లై సొంత కన్న వాళ్ళను సైతం లెక్కచేయకుండా ఇష్టం వచ్చిన నిర్ణయాలు తీసుకొని ఇంటిని మొత్తం వల్లకాడు చేస్తున్న యువత అనవసరపు ఆలోచనలతో బెట్టింగ్ ఆడుతూ నిత్యం తాగుతూ ఊగుతూ గొడవలు సృష్టిస్తూ అలజడలు రేకి ఇస్తే చివరకు ఆత్మ తినే శరణ్యమా అనే ఆలోచనను సైతం చూస్తున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి ప్రభుత్వ కార్యాలయాల్లో కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి మరి ముఖ్యంగా కాలేజ్ బస్టాండ్ పబ్లిక్ ఉన్న ప్రాంతాలలో డ్రగ్స్ మరియు బెట్టింగ్ పై విస్తృతమైన ప్రచారం చేస్తే నిత్యం యువతను పర్యవేక్షణ కమిటీ వేసి ప్రతి ఒక్కరిని బాధ్యత కమిటీ నిర్వాణ ఏర్పాటు చేయించి మరియు బేటింగ్ యాప్ లపై రోజు ఒక కార్యక్రమం చేస్తూ ప్రతి గ్రామాల్లో కూడా ఉన్న యువతను తెలియజేసే విధంగా ఏర్పాటు చేస్తే బాగుంటుందని చాలా మంది అంటున్నారు

వ్యాసకర్త .రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు
మక్తల్ నియోజకవర్గం

# పోలీసులకు లొంగిపోయిన 22 మంది మావోయిస్టులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 12

ఛత్తీస్ గఢ్ నారాయణపూర్ జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయిన మావోలులొంగిపోయిన వారిలో 8 మంది మహిళలు లొంగిపోయిన మావోలపై రూ.37 లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపిన పోలీసులు

# అచ్చంపేట బీటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. మాగనూర్ మండల కేంద్రం నుండి అచ్చంపేట గ్రామానికి బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాగనూర్ మండల కేంద్రం నుండి అచ్చంపేట వరకు 3కోట్ల 80లక్షల రూపాయలతో నూతనంగా బీటీ రొడ్డును నిర్మిస్తున్నామని అన్నారు. వడ్వాట్ మీదుగా అడవిసత్యారం, మాగనూర్ నుండి వర్క్యూర్ మీదుగా నేరడగం వరకు వెళ్ళే రోడ్లను పునరుద్ధరించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలియజేశారు. రాబోవు రోజుల్లో ప్రతిగ్రామనికి రోడ్డు ఉండేలా చొరవ తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా మాగనూర్ వాగుపై చెక్ డ్యాంలను నిర్మించి, రైతులకు సాగునీటిని అందించేవిధంగా చేస్తున్నామని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాల వెలుగు స్కూల్లో 100 కేజీల బియ్యం,నిత్యవసర వస్తువుల వితరణ





నివాస్ న్యూస్ మణుగూరు

లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో చార్టర్ ప్రెసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు జన్మదిన సందర్భంగా క్లబ్బు ప్రెసిడెంట్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ అధ్యక్షతన సీ టైప్ లోని సంతోష్ నగర్ లో ఉన్న బాల వెలుగు (శ్రీ విద్యాభ్యాస స్కూల్) లో 100 కేజీల బియ్యము,దాన్ని కూరగాయలు మరియు నిత్యావసర వస్తువులు వితరణగా అందించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంటు డాక్టరు షేక్ మీరా హుస్సేన్ మాట్లాడుతూ.. మనం సంతోషకరంగా ఉండే సందర్భాలలో ఆ పనులకు సహాయం చేసి వారి కళ్ళలో ఆనందాన్ని చూడటం ఒక సరికొత్త మానవీయ సంస్కృతి అన్నారు. హరి బాబు పుట్టినరోజు సందర్భంగా బాల వెలుగులో ఉన్న 75 మంది విద్యార్థిని విద్యార్థులకు వితరణ అందించటతోపాటు వారికి మిఠాయిలు, బిస్కెట్లు పంచి పెట్టడం వీధి బాలల విద్యార్థిని విద్యార్థుల చదువుకు ఊతం ఇచ్చినట్లు అన్నారు . విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ స్పృహను చిన్నతనం నుండే పెంపొందించుకోవాలన్నారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో బాల వెలుగులో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ప్రారంభించారు. ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా ప్రెసిడెంటు,ఆంగ్ల ఉపాధ్యాయులు షేక్ మీరా హుస్సేన్ బోధిస్తారు. ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎం శ్రీనివాసరావు,ట్రెజరర్ ఆడబాల నాగేశ్వరరావు, ప్రోగ్రాం చైర్ పర్సన్ మొత్తం శెట్టి నాగేశ్వరరావు,డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్,జి ఎల్ టి కోఆర్డినేటర్ గాజుల రమేష్ కుమార్, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ కముజు చంద్రమోహన్,లయన్స్ క్లబ్ సభ్యులు గూడవల్లి లక్ష్మణరావు,భాగం రమేష్ కుమార్,డాక్టర్ దుస్సా సమ్మయ్య,చింతపల్లి రాంబాబు, వి నాగేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి,టీచర్స్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మరో ఆరుగురు మావోల లొంగుబాటు



ఖమ్మం నివాస్ న్యూస్ జూలై 12

కొత్తగూడెంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఎదుట లొంగిపోయిన 6 గురు మావోయిస్ట్ దళ సభ్యులు జనవరి 2025 నుండి జిల్లా పోలీస్ ఆపరేషన్ చేయుత ద్వారా వివిధ హెూదాల్లోనీ 300 మంది మావోయిస్ట్ ల లొంగుబాటు లొంగిపోయిన మావోయిస్ట్ లకు ఒకొక్కరికి 25 వేల తక్షణ సహాయం మావోయిస్ట్ లకు సహకరించి ఆదివాసీల అభివృద్ధికి ఆటకం కలిగించవద్దు: ఎస్పీ రోహిత్ రాజ్

# భూపాల్ పల్లి అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్ కు అతి ఉత్కృష్ట సేవా పథకం వచ్చిన సందర్భంగా సన్మాన కార్యక్రమం...



భూపాలపల్లి జిల్లా 11 నివాస్ న్యూస్ ప్రతినిధి:- భూపాల్ పల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ కు మరియదాపూర్వకంగా కలిసిన ముఖ్య నాయకులు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా నాయకులు లావుడియా రాజు నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కార్యదర్శి బానోతు భాస్కర్ నాయక్ సేవలాల్ సేన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సంతోష్ నాయక్ గవర్నమెంట్ టీచర్ శ్రీనివాస్ మొదలైన వారు ఈరోజు భూపాల్ పల్లి జిల్లా లో నరేష్ కుమార్ సార్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్య నాయకులు....

# సేవాలాల్ సేన కోపాగ్నిలో సీఎం రేవంత్ దహనం సేవాలాల్ సేన హనుమకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్...





హనుమకొండ జిల్లా జులై, 12 నివాస్ న్యూస్ ప్రతినిధి:- సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్ విద్యార్థుల కోసం రోడ్ ఎక్కిన సేవాలాల్ సేన నాయకులు గాంధీభవన్ ముట్టడికి హెచ్చరిక తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను తేలిగ్గా తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సేవాలాల్ సేన గట్టిగానే జులకిచ్చింది విద్యార్థులకు న్యాయం చేయని సీఎం రేవంత్ రెడ్డి సేవాలాల్ సేన నాయకులు హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ గేటు వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి తమ ఆగ్రహాన్ని వెలిబుచ్చారు సేవాలాల్ సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ మండిపడుతూ విద్యార్థుల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతుంది రెండు సంవత్సరాలు అవుతున్న ఇంకా విద్యాశాఖ మంత్రి లేరు ఇంకా ఎంత నిర్లక్ష్యం అంటూ ఫైర్ అయ్యారు 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో పెట్టి లక్షలాది విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లుతున్నారు కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని ఇది విద్యపై యుద్ధమే అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు

సేవాలాల్ సేన వార్నింగ్ క్లియర్: నెల రోజుల లోపు స్కాలర్షిప్ జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి లేకపోతే హనుమకొండ డిఇఓ డిఐఈఓ కార్యాలయాలపై ముట్టడి చేస్తాం ఆ తర్వాత హైదరాబాద్ గాంధీ భవన్ ని ముట్టడే లక్ష్యం అని గట్టిగానే హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వరంగల్ జిల్లా కన్వీనర్ ఇస్లావత్ మోహన్ నాయక్ సేవాలాల్ విద్యార్థి సేన నాయకులు బానోతు సుమన్ నాయక్ ఇస్లావత్ వీరన్న నాయక్ ఇస్లావత్ రాహుల్ నాయక్ ఇస్లావత్ తిరుపతి నాయక్ మూడవత్ ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# పూటకు పార్టీ మారే నాయకులు బిఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు లేదు

## భూత్పూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్పష్టం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. భూతూరు పునరావస గ్రామం గా నోచుకోకుండా అడ్డుకున్నది భూత్పూర్ గ్రామకాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటిసి కురుమయ్య గౌడ్ వారి అనుచరులేనని గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కురువ చిన్న నరసింహులు బీరప్ప బుడ్డ బీరప్ప లక్ష్మయ్య బోయ అన్నయ్య కోరి అంజప్ప హనుమంతు లు స్పష్టం చేశారు శనివారము వారు ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో మాట్లాడుతూ కురుమయ్య గౌడ్ తన అనుచరుల తమ ప్రయోజనం కోసం అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో పూటకు పార్టీ మార్చేవారు బిఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు 2010లో గ్రామానికి పునారావసం గ్రామంగా గుర్తించి జీవో తీసుకొచ్చింది మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు 2009 నుంచి 2014 వరకు ఎమ్మెల్యేగా ఉన్న దయాకర్ రెడ్డితో మీరు ఎందుకు పునాస గ్రామంగా జీవోను అమలు చేయలేకపోయారు అని ప్రశ్నించారు కేంద్రం పేరు చెప్పి ప్రతి షెడ్ కు పదివేల చొప్పున దాదాపు 40 లక్షలు వసూలు చేసిన కురుమయ్య గౌడ్ ది కాదా అని వారు ప్రశ్నించారు నేటి వరకు గ్రామ ప్రజలకు ఆ లెక్కలను చూపించలేక ముఖాన్ని చాటేసుకునేది వాస్తవం కాదని మరో మారువారు. ప్రశ్నించారు త్రీసభ్యకమిటీ సభ్యులు గ్రామానికి వచ్చి బీబీఆర్ ఎస్ బి బి ఆర్ నెంబర్ అని వేస్తుంటే ఏఈ పై దాడి కి ప్రయత్నించినా నేటి కాంగ్రెస్ నాయకుల అనే విషయాన్ని మర్చిపోవద్దని వారు సూచించారు 2018లో మరోసారి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చిట్టెం రామ్మోహన్ రెడ్డి గ్రామాలకు పునర్స పునర్వాస గ్రామాల్లో గుర్తించి నిర్వాసితులకు అన్ని రకాలుగా సాయం చేయాలని కోర్టులో కేసు వేయించిన మాట వాస్తవం కాదని వారు ప్రశ్నించారు 2021లో కోర్టులో గెలిచిన తర్వాత అడ్వకేట్ ద్వారా నోటిఫికేషన్ వేయించుకోవాలని గ్రామ సర్పంచ్ తో పాటు తనను పిలిచిన చెప్పిన విషయము మర్చిపోవడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు చెప్పిన పట్టించుకోకుండా కాలయాపన చేసింది భూత్పూర్ కాంగ్రెస్ నాయకులేనని వారు అన్నారు 2025లో జనవరిలో సర్పంచి ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతోటి మంత్రి జూపల్లిని పిలిపించి వారంలోగా నోటిఫికేషన్ వేస్తామని ప్రకటించిన విషయం ఏమైందని వారుఅడిగారుమళ్లీ సెప్టెంబర్ నెలలో స్థానిక సంస్థ ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతోనే కొత్త డ్రామాకు దింగరని అన్నారు ఇందులో భాగంగానే శుక్రవారం నాడు గ్రామ పంచాయతీ దగ్గర సమావేశం ఏర్పాటు చేసి ప్రజల ఓట్లను ఎలాదండుకోవాలని వారిని ఎలా మోసం చేయాలని దురుబుద్ధి దురుద్దేశంతోటే ఈ యొక్క సమావేశం నిర్వహించి బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం జరిగిందని వారు స్పష్టం చేశారు

# అరుణాచలంలో హత్యకు గురైన తెలంగాణ యువకుడు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 12



అరుణాచలంలో దైవ దర్శనానికి వెళ్లి అక్కడ దొంగల చేతిలో హతమైన సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణం లోని ఇందిరా నగర్ కు చెందిన చిప్పలపల్లి రవీందర్ ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ గా అసెంబ్లీ ప్రాంగణం లో విధులు నిర్వహిస్తూ హైదరాబాద్ లో ఉంటున్నాడు. అతని కుమారుడు విద్యాసాగర్ (28) మెడికల్ రిప్రజెంటేటివ్ గా పనిచేస్తూ కంపెనీ క్వార్టర్స్ లో ఉంటున్నాడు. విద్యాసాగర్ గతం లో రెండు సార్లు స్నేహితులతో కలిసి అరుణాచలం వెళ్లి వచ్చాడు. ఈ సారి కూడా వెల్దామంటే స్నేహితులు రామని చెప్పడంతో అతడు ఒక్కడే వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఈ నెల 4న మోత్కూరు వచ్చి తాతను చూసి వెళ్లాడు. ఈ నెల 6న బయలుదేరి వెళ్లి 7న అరుణాచలం చేరుకున్నాడు. పగలు గిరిప్రదక్షణ చేస్తే ఎండకు కాళ్లు కాలుతాయని ఈ నెల 8న రాత్రి గిరిప్రదక్షణ చేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు అతడిపై దాడి చేసి గొంతు కోశారని, రాత్రంతా కొన ఊపిరితో కొట్టుకుంటూ రోడ్డుపైనే పడి ఉన్నాడని, 9న ఉదయం అక్కడి పోలీసులు చూసి ఆస్పత్రికి తరలించారని చెబుతున్నారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో 9న వారు వెళ్లే సరికి విద్యాసాగర్ ఆస్పపత్రిలో మృతి చెంది ఉన్నాడు. ఈ నెల 10న పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం పోలీసులు భౌతికకాయాన్ని తలిదండ్రులకు అప్పగించగా స్వగ్రామానికి తీసుకవచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. రవీందర్ కు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉండగా ఇద్దరు కుమార్తెల వివాహాలు జరిగాయి. కుమారుడు కూడా ప్రయోజకుడై ఉద్యోగం చేస్తుండటంతో త్వరలోనే వివాహం చేయాలనుకున్నారు. ఇంతలోనే దొంగల చేతిలో మృతి చెందడంతో తల్లిదండ్రులు, తోబుట్టువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విద్యాసాగర్ మృతితో ఇందిరానగర్ కాలనీలో విషాదఛాయలు అములుకున్నాయి.

# ఏ ఈ జగదీష్ 90 వేల రూపాయలు లంచం తీసుకోగా పట్టుకున్న ఏసీబీ అధికారులు

పెద్దపల్లి జిల్లా నివాస్ న్యూస్ జూలై 12 పంచాయితీ రాజ్ ఎ.ఈ జగదీష్ బాబు రూ.90వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం వద్ద పంచాయతీరాజ్ ఏఈ జగదీష్ బాబు 90వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా కరీంనగర్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు.. కాల్వ శ్రీరాంపూర్ పంచాయతీరాజ్ ఏఈ జగదీష్ ఓదెల మండలం బాయమ్మపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రాజు నుండి సీసీ రోడ్డు బిల్లు మంజూరు కోసం 90వేల రూపాయలు డిమాండ్ చేసి



తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# తిరుపతి వెళ్లే భక్తులకు గుడ్ న్యూస్



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 12**

తెలంగాణ నుంచి తిరుపతి శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. చర్లపల్లి-తిరుపతి మధ్య నడిచే 26 ప్రత్యేక రైళ్ల సేవలను ఆగస్టు 30 వరకు పొడిగించింది. రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే శాఖ పేర్కొంది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. చర్లపల్లి-తిరుపతి 07017 నెంబర్ గల ప్రత్యేక రైళురైళ్లు శుక్ర, ఆదివారల్లో,ఆదివారాల్లో, 07018 గల రైలురైళ్లు సోమ, శనివారాల్లో ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి.


# ఆర్ టి సి ఎండీ సజ్జనార్‌కు నెలరోజులపాటు సెలవులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 12**

మంజూరు చేసిన ప్రభుత్వం ఆర్టీసీ ఇంఛార్జ్ ఎండీగా సురేంద్ర మోహన్‌కు బాధ్యతలు

# ఆసిఫాబాద్ నకిలీ విత్తనాల కేసులో ప్రధాన నిందితుడిపై పీడీ యాక్ట్



**అసిఫాబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 12**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో నకిలీ విత్తనాల సరఫరాలో ప్రధాన నిందితుడైన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గోరంట్ల సురేష్ బాబుపై శనివారం పీడీ యాక్ట్ అమలు చేశారు. చింతలమానెపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, జూలై 3న అరెస్ట్ చేసి, కౌటాల సీఐ ముత్యం రమేష్ ఆధ్వర్యంలో చర్లపల్లి జైలుకు తరలించారు. నేరాలకు పాల్పడితే ఉపేక్షించబోమని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ హెచ్చరించారు.

# 590 మంది వేదపండితులకు నిరుద్యోగ భృతి

తిరుమల : రాష్ట్రంలో 590 మంది వేదపండితులు నిరుద్యోగులుగా ఉన్నారని, వారికి రూ.మూడు వేలు భృతి ఇవ్వాలని నిర్ణయించినట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. దేవదాయశాఖ, టిటిడి మధ్య పెండింగ్‌లో ఉన్న సంయుక్త అంశాలపై శనివారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్య భవనంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ జె.శ్యామలరావు, దేవాదాయ శాఖ కార్యదర్శి వినరుచంద్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ.. గతంలో సిఎం చంద్రబాబు సమక్షంలో జరిగిన సమావేశంలో ఆలయాలకు సంబంధించిన కొన్ని సమస్యలు ముందుకు రాగా వాటి పైన ఈ సమావేశంలో చర్చించామన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రంలోని పునర్ నిర్మాణంలో ఉన్న ఆలయాలకు రూ.147 కోట్లు విడుదల కాగా నిలిచిపోయాయని, మరో రూ.11 కోట్లు మిగతా ఆలయాలకు రావాల్సి ఉందని పేర్కొన్నారు. విజయవాడ దుర్గగుడికి వెళ్లేందుకు మరో రోడ్డు మార్గం వేసేందుకు టిటిడి సహకారం కావాలని కోరారు.


# ఈనెల 14న అగ్నివీర్ అభ్యర్థులకు మెడికల్ క్యాంపు పెద్దపల్లి కలెక్టర్




**కరీంనగర్, నివాస్ న్యూస్ జూలై 12**

జూలై 14న అగ్నివీర్ ఎస్. ఏ. సి. జి. డి అభ్యర్థులకు పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐలో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అగ్నివీర్ అభ్యర్థులకు 18 రకాల మెడికల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. కళ్ళు, పళ్ళు, చెవి, ముక్కు సంబంధించిన పరీక్షలను ప్రముఖ వైద్య నిపుణులు చేస్తారని, హైట్, వెయిట్ చెస్ట్ లాంటి పరీక్షలు కూడా ఉంటాయన్నారు.


# మంచి ఉద్యోగం, జీతం రావడంలేదని యువకుడు ఆత్మహత్య



**నల్గొండ నివాస్ న్యూస్ జూలై 12**

మంచి జీతం రావడంలేదని రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య నల్గొండ జిల్లా చిట్యాల మండలం నేరడలో చోటు చేసుకున్న ఘటన నేరడ గ్రామానికి చెందిన రూపని అఖిల్(24) బీటెక్ పూర్తి చేసి, ఏడాదిన్నర క్రితం హైదరాబాద్ లోని సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం తక్కువ జీతం వస్తుండడంతో ఊరికి తిరిగొచ్చిన అఖిల్ మరో ఉద్యోగం కోసం ప్రయత్నం ఉద్యోగం రాక నిరాశతో చిట్యాలలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.

# ఫోర్త్ సిటీ నుండి అమరావతికి కొత్తగా గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూలై 12**

హైదరాబాద్‌లో నిర్మించాలని చూస్తున్న డ్రై పోర్టు నుండి మచిలీపట్నం పోర్టుకు రైలు మార్గం గురించి ప్రతిపాదన పెట్టిన తెలంగాణ ప్రభుత్వం ఏపీ పునర్విభజన చట్టంలోని అంశాలపై ఇటీవల సమావేశం నిర్వహించిన కేంద్ర హోంశాఖ ఈ సమావేశంలో హైదరాబాద్ ఫోర్త్ సిటీ నుండి అమరావతి వరకు నూతన రహదారి నిర్మించాలని ప్రతిపాదించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ, డీపీఆర్ రూపొందించాలని కేంద్ర రవాణా శాఖకు ఆదేశాలు ఇచ్చిన కేంద్ర హోంశాఖ ఫోర్త్ సిటీని అమరావతిని కలిపేలాగా రహదారి ఉంటే బాగుంటందని ఏపీ అధికారాలకు వివరించిన తెలంగాణ అధికారులు ఈ ప్రతిపాదనపై ఏపీ అధికారుల స్పందన కోసం వేచి చూస్తున్న తెలంగాణ అధికారులు..

# అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదానికి కారణం ఏంటంటే?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 12**

విమాన ప్రమాద ఘటనపై 'ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగెంట్ బ్యూరో' (AAIB) ప్రాథమిక నివేదిక విడుదల విమానం టేకాఫ్ అనంతరం సెకన్ వ్యవధిలో ఇంధన కంట్రోల్ స్విచ్‌లను ఆఫ్ చేసినట్లు సందేహాలు ఎందుకు స్విచ్ ఆఫ్ చేశారని పైలట్ ప్రశ్నించగా.. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు రిపోర్టు మీకాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని స్పష్టం చేసిన ఏ ఏ ఐ బి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని.. ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ

# బీసీ లకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**మాట తప్పే అలవాటు మడిమా తిప్పే అలవాటు కాంగ్రెస్ పార్టీ కీ లేదు**

**మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి**

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు**

మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి జులై 12

శనివారం రోజు మంగపేట మండల కేంద్రం లోని వైస్సార్ విగ్రహం వద్ద బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పాలాభిషేకం కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి విచ్చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి శఏనుముల రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రులు ధనసరి సీతక్క , పొన్నం ప్రభాకర్, కొండ సురేఖమ్మ ల చిత్ర పఠలకు పాలాభిషేకం చేసి భాణా సంచ కాల్చారు ఈ కార్యక్రమ అనంతరం అయన మాట్లాడుతూ.ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి నియోజకవర్గం లో బీసీ డిక్లరేషన్ బీసీ లకు కచ్చితంగా 42% శాతం అమలు చేస్తాం అని ఇచ్చిన హామీ కీ కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం దేశం లోనే ఎక్కడ జరగని విధంగా కుల ఘనన చేసి మేమెంతో మాకంత అనే విధంగా తెలంగాణ క్యాబినెట్ సమావేశం లో రానున్న స్థానిక సంస్థ ల ఎన్నికలలో 42% రిజర్వేషన్ లతో ముందుకు వెళ్తాము అని రాష్ట్ర మంత్రి మండలి లో నిర్ణయం



తెలిపడంతో మాట ఇస్తే కచ్చితంగా ఇచ్చిన మాట పైన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మరొమారు రుజువు చేసిన క్యాబినెట్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో.. జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కుక్కలు కొట్టుకున్నట్టు కొట్టుకున్నారు

విజయవాడ నివాస్ న్యూస్ జూలై 12 విజయవాడలో కుక్క విషయంలో వివాదం.. దారుణంగా కొట్టుకున్న రెండు కుటుంబాలు విజయవాడ - పటమట పీఎస్ పరిధిలో తన మనవరాలిని స్కూల్ బస్సు ఎక్కించడానికి తీసుకెళ్తున్న రామారావు అనే వ్యక్తి.. అదే సమయంలో జాగింగ్ కు తన పెంపుడు కుక్కతో వెళుతున్న అభి అనే యువకుడు అభి పెంపుడు కుక్క రామారావు మనవరాలిపైకి వెళ్లడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరగగా.. మాటామాటా పెరిగి దారుణంగా కొట్టుకున్న ఇరు కుటుంబ సభ్యులు.




# 'వర్సిటీ'ల్లో బోధకులేరి?

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : రాష్ట్రంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల పరిస్థితి దారుణంగా ఉంది. ఉన్నత విద్య, పరిశోధన కేంద్రాలుగా ఉండాల్సిన యూనివర్సిటీలు ఒకపక్క నిధుల కొరతతోనూ, మరోపక్క సిబ్బంది కొరతతోనూ కొట్టుమిట్టాడుతున్నాయి. అధ్యాపక పోస్టులను భర్తీ చేయకపోవడంతో రూసా, యుజిసి నుంచి నిధులు రావడం లేదు. నియామక ప్రక్రియకు ఇస్తున్న నోటిఫికేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం నియమ, నిబంధనలు పాటించకపోవడం వల్ల కోర్టు కేసులతో పెండింగ్‌లో ఉన్నాయి. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఇలానే సాగడంతో ఒక తరం విద్యార్థులు నష్టపోయారని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 యూనివర్సిటీల్లో సుమారు 3,480 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 9 యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లు కూడా లేరు. ఉమ్మడి రాష్ట్రంలో ఈ పోస్టుల భర్తీ ఆయా యూనివర్సిటీల పరిధిలో జరిగాయి. చివరిసారిగా 2008లో ఈ నియామకాల ప్రక్రియ నిలిచిపోయింది. విశ్వవిద్యాలయాలు సొంతంగా చేసుకుంటున్న ఈ నియామకాల్లో భారీ అవకతవకలు జరుగుతున్నాయనే విమర్శలు వచ్చాయి. రాష్ట్ర విభజన అయిన తరువాత అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం నియామక ప్రక్రియను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి)కి 2018లో అప్పగించింది. మొత్తం 14 యూనివర్సిటీల్లో 2,400 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి స్క్రీనింగ్ టెస్ట్‌ను ఎపిపిఎస్‌సి నిర్వహించింది. ఈ పరీక్షలో అభ్యర్థులను ఎంపిక చేసింది. కానీ ఇందులో రోస్టర్ విధానం పాటించలేదని కొంతమంది అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. రోస్టర్ విధానం పాటించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడంతో దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీంతో టిడిపి ప్రభుత్వంలో నియామక ప్రక్రియ సుప్రీంకోర్టు వద్ద పెండింగ్‌లో ఉంది.




దీనిని పట్టించుకోకుండా వైసిపి ప్రభుత్వం 2023లో మరోసారి 3,220 పోస్టుల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌లో కూడా రోస్టర్ విధానం పాటించలేదని కొంతమంది అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఈ నియామక ప్రక్రియ కూడా హైకోర్టు పరిధిలో పెండింగ్ ఉంది. ఈ పెండింగ్ కేసులు ఎప్పుడు పూర్తవుతాయో? నియామకాలు ఎప్పుడు జరుగుతాయో? తెలియని పరిస్థితి నెలకొంది. బోధనా సిబ్బంది లేకపోవడంతో పరిశోధనల్లో నాణ్యత ప్రమాణాలు లోపిస్తున్నాయని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటు రూసా నుంచి విశ్వవిద్యాలయాలకు రావాల్సిన గ్రాంటులు రాకపోవడంతో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, గెస్ట్ సిబ్బందికి యూనివర్సిటీలే వేతనాలు చెల్లిస్తున్నాయి. ఇందుకోసం అన్ని యూనివర్సిటీల్లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు పెరిగాయి. బోధనా సిబ్బంది నియామక ప్రక్రియపై కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా పరిష్కరించి నియామక ప్రక్రియను చేపట్టాలని విద్యార్థులు, మేధావులు కోరుతున్నారు. విసిల నియామకంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం మితిమీరిన జోక్యం చేసుకుంటుంది. తమ భావజాలం ఉన్నవారిని విసిలుగా నియమించాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిళ్లు తెస్తున్నట్లు తెలుసోంది.

ఖాళీ పోస్టులు (2023 ఉన్నత విద్యామండలి విడుదల చేసిన

విశ్వవిద్యాలయం పేరు ప్రొఫెసర్ అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రొఫెసర్

ఆచార్య నాగర్జున 34 65 147

ఆదికవి నన్నయ 18 33 77

ఆంధ్ర 111 201 414

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 15 27 67

ద్రవిడన్ 13 22 45

కృష్ణా 16 29 63

రాయలసీమ 16 29 68

శ్రీ కృష్ణదేవరాయ 35 65 168

శ్రీ పద్మావతి మహిళా 26 52 109

శ్రీ వెంకటేశ్వర 53 100 269

విక్రం సింహపురి 23 42 82

యోగి వేమన 36 42 82

అబ్దుల్ హక్ ఉర్దూ 12 19 36

జెఎన్‌టియు ఎ 26 40 220

జెఎన్‌టియు గురజాడ 14 25 163

జెఎన్‌టియు కె 26 39 197

మొత్తం 474 859 2147

# వెంకటాపురం హాస్టల్ లో నీళ్లు లేక విద్యార్థుల ఆర్తనాదం..!

## లక్షల రూపాయలు వెచ్చించిన వసతులు దుర్వినియోగం..! పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యం..!






**నూ గూరు వెంకటాపురం నివాస్ న్యూస్ జులై 12**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గల లక్ష్మీనగరం ప్రభుత్వ గిరిజన హై స్కూల్ హాస్టల్ పరిస్థితి రోజురోజుకీ దిగజారుతోంది. సుమారు 400 మంది విద్యార్థులు, 6 మంది ఉపాధ్యాయుల కుటుంబాలు నివాసముండే ఈ హాస్టల్‌లో, విద్యార్థులకు కనీస సదుపాయాలు లేక ఆవేదనతో బ్రతుకుతున్నారు.

వాడకంలో లేని స్టీమ్ బాయిలర్లు – గ్యాస్ స్టౌలపై కష్టాలు

విద్యార్థులకు భోజనం సిద్ధం చేయడానికి ఎప్పటినుంచో స్టీమ్ బాయిలర్లు ఏర్పాటు చేసినా, అవి ఇప్పుడు నిరుపయోగంగా పడి ఉన్నాయి. దీనివల్ల పిల్లలకు గ్యాస్ స్టౌలపై గిన్నెల్లో భోజనం వండాల్సి రావడంతో సమయం, శ్రమ, ఇంధనం ఎక్కువగా వినియోగవుతోంది. ఈ సమస్యపై ఎవరూ స్పందించకపోవడం ప్రభుత్వ వైఫల్యంకు నిదర్శనం.

రెండు సంవత్సరాలుగా వాడకంలో లేని వాటర్ ట్యాంకులు

లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించిన రెండు నీటి ట్యాంకులు ఈ హాస్టల్‌లో రెండేళ్లుగా ఉపయోగం లేకుండానే నిరుపయోగంగా మిగిలిపోయాయి. మౌలిక సదుపాయాల కోసం కేటాయించిన నిధులు వారికి ఉపయోగపడకుండా, ఖర్చు చేసినట్టు మాత్రమే చూపించి వదిలేసిన ఘోర నిర్వాకం ఇది.

కరెంట్ లేకుంటే నీళ్లే లేవు – పిల్లల హైజీనుకు గండం

ఈ హాస్టల్‌లో నీటి సరఫరా పూర్తిగా డైరెక్ట్ మోటర్‌పై ఆధారపడి ఉంది. అంటే కరెంట్ లేకపోతే విద్యార్థులు స్నానం చేయలేరు, చేతులు కడుక్కోలేరు, పైన్స్‌కు వెళ్లినా నీళ్ళు రావు. ఇది బాలల హక్కులను కాలరాసే ప్రమాదకర పరిస్థితి. విద్యార్థుల ఆరోగ్యం, హైజీన్ ప్రమాదంలో పడుతోంది.

35 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఐటిడిఏ ఆఫీస్ – అయినా స్పందన శూన్యం!

గిరిజన సంక్షేమ శాఖ అధికారి కార్యాలయమైన ఐటిడిఏ (ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ) ఆఫీస్, ఏటూరు నాగారం లో ఉంది. ఇది హాస్టల్‌కు కేవలం 35 కిలోమీటర్ల దూరంలో ఉన్నా కూడా అక్కడి నుంచి ఎటువంటి పర్యవేక్షణా లేకపోవడం, వారికి సమాచారం చేరకపోవడం లేదా కావాలనుకోవడంలేదా? అనే అనుమానాలు తలెత్తిస్తున్నాయి.

అధికారుల నిర్లక్ష్యానికి పిల్లలు బలి కావాల్సిందేనా..?

ఇలాంటి స్థితిలో, పేద గిరిజన కుటుంబాల బిడ్డలు ప్రభుత్వం ఇచ్చే ఆశ్రయాన్ని ఆశించి హాస్టల్‌కు వస్తే, ఇక్కడ కనీస వసతులు లేక పోవడమంటే ప్రభుత్వం చేసిన హామీలు కేవలం మాటలకే పరిమితమా? అని ప్రజలు నిలదీసే పరిస్థితి వచ్చింది.

విద్యార్థులకు శాపంగా మారిన హాస్టల్..!

శ్రమ, ఆశ, అభివృద్ధి కోసం వచ్చిన విద్యార్థులకు, ఇప్పుడు ఈ హాస్టల్ ఇబ్బందుల బాదకంగా మారుతోంది. ప్రభుత్వం విద్యను ప్రోత్సహిస్తామంటూ పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తూ ఉండగా, నిజానికి హాస్టల్ పరిస్థితులు మాత్రం శోచనీయం.

# న్యాయవాదులకు రక్షణ కల్పించండి..!

## అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టం అమలు చేయాలి..!

## పిట్ట శ్రీనివాస్ రెడ్డిసుప్రీంకోర్టు న్యాయవాది






హైదరాబాద్, జూలై 12 (నివాస్ న్యూస్ ప్రతినిధి) న్యాయవాదుల సంక్షేమం, భద్రత కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని సుప్రీంకోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, న్యాయవ్యవస్థకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ మేరకు ఆయన రాష్ట్రపతి ద్రౌపతి మురము కి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,కి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసినట్లు తెలిపారు.

వామనరావు దంపతుల హత్య అనంతరం ఇప్పటికీ పరిస్థితే మారలేదు..!

తెలంగాణలో పెద్దపల్లి జిల్లాలో వామనరావు దంపతుల హత్యలు జరిగినప్పటి నుంచీ న్యాయవాదులపై దాడులు పెరిగాయని, పోలీసు వ్యవస్థను రాజకీయవాదులు నియంత్రిస్తున్నారన్న అర్థం వస్తోందని పిట్టా శ్రీనివాసరెడ్డి విమర్శించారు.

పోలీసులు తప్పుచేసే రాజకీయం వారికే బలం అన్న భావన ప్రజల్లో పెరుగుతుండటం, న్యాయవాదులపై తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడం, ముఖ్యంగా జూనియర్ న్యాయవాదులపై ఫేక్ కేసులు, తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని అన్నారు.

న్యాయవాదుల హక్కులకు చట్ట పరిరక్షణ అవసరం..!

సివిల్ కేసుల్ని క్రిమినల్ కేసులుగా మలచడం, తప్పుడు కేసులు నమోదు చేయడం, పోలీసుల అధికార దుర్వినియోగం, ఇవన్నీ న్యాయ వ్యవస్థను దెబ్బతీసే చర్యలుగా అభివర్ణించారు. చట్టాన్ని అమలు చేయాల్సిన వారు రాజకీయ ఒత్తిడికి లోనై, పదోన్నతుల కోసం న్యాయవాదులను బలికొడుతున్నారన్న అభిప్రాయం ప్రజల్లో పెరుగుతోందని తెలిపారు.

జూనియర్ న్యాయవాదులకు ఉపాధి భద్రత కల్పించాలి

వారికి నెలకు ?10,000 స్టైఫండ్ ఇవ్వాలని, మానసిక ఒత్తిడికి లోనయ్యే న్యాయవాదులకు రూ. 50 లక్షల వైద్య బీమా, ఆపదలో అకస్మాత్తుగా మృతిచెందిన న్యాయవాదుల కుటుంబాలకు రూ. 30 లక్షల బీమా క్లెయిమ్ వంటి పథకాలు అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టంలో పొందుపరచాలని పిట్టా శ్రీనివాసరెడ్డి కోరారు.



ఇల్లు – ఆరోగ్యం – విద్య: న్యాయవాదుల కుటుంబ భద్రత కోసం ప్రభుత్వాలు కదలాలి

పేద న్యాయవాదులకు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఉచితంగా గృహాలు మంజూరు చేయాలని, కొత్తగా నిర్మించనున్న రాజేంద్రనగర్ హైకోర్టు సముదాయంలో న్యాయవాదుల కోసం ప్రత్యేకంగా వసతి కాలనీ, మెడికల్ కాలేజీ నిర్మించాలని సూచించారు. న్యాయవాదుల పిల్లలకు వైద్య విద్యా అవకాశాలు, బెదిరింపులకు గురైన న్యాయవాదులకు గన్‌మెన్ భద్రత కల్పించాలని పేర్కొన్నారు.

న్యాయవాది కే రక్షణ లేనప్పుడు ప్రజలకు ఎలా న్యాయం?

“న్యాయ వ్యవస్థ మీద నమ్మకాన్ని పెంచాలంటే, ముందుగా న్యాయవాదులకు భద్రత కల్పించాలి.

న్యాయవాది తనను తాను రక్షించుకోలేనప్పుడు, ప్రజలకు ఎలా రక్షణ కల్పిస్తాడు అనే సందేహాన్ని తొలగించాలి” అని పిట్టా శ్రీనివాసరెడ్డి అన్నారు.

అందుకే అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టాన్ని తక్షణమే అమలులోకి తేవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.


# మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్



**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జూలై 12**

మెదక్ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామానికి చెందిన ఠాకూర్ అర్జున్ సింగ్ కి చెక్ అందజేసిన జిన్నారం మండల బిజెపి అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమణాసింగ్ మండల ఉపాధ్యక్షులు మహేష్ యాదవ్ మాదారం బూత్ అధ్యక్షులు వికాస్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# హైవేపై భారీ దోపిడీ రూ.10 లక్షల విలువైన సెల్‌ఫోన్లు చోరీ



**నిజామా బాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 12**

తెలంగాణ నిజామాబాద్ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున భారీ చోరీ జరిగింది. విశ్రాంతి కోసం జాతీయ రహదారి పక్కన ఆపిన లారీలో నుంచి సెల్ ఫోన్ డబ్బాలను దొంగలు ఎత్తుకెళ్లారు. లారీ డ్రైవర్ ఫిర్యాదుతో నిజామాబాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చోరీకి గురైన సెల్ ఫోన్ల విలువ మార్కెట్లో సుమారు రూ.10 లక్షలకు పైగా ఉంటుందని డ్రైవర్ పోలీసులకు తెలియజేశాడు.


# రాజకీయాలపై నటి ఎంపీ కంగనా రనౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 12**

రాజకీయాలు ఖర్చుతో కూడినవి ఎంపీ జీతం సరిపోదు తమ సిబ్బందికి జీతాలు ఇచ్చిన తర్వాత ఎంపీలకు మిగిలేది అంతంత మాత్రమే నియోజకవర్గంలో ఒక్కో ప్రదేశ్ 300 కి.మీ నుంచి 400 కి.మీ దూరంలో ఉన్నందున ప్రజా ప్రతినిధులు, పీఏలు, వాహనాలకు లక్షల్లో ఖర్చు అవుతుంది

# మానుకోట నియోజకవర్గంలో దవాఖానలు అభివృద్ధి చేయండిఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 12**

మహబూబాబాద్ నియోజక వర్గంలో పేదలకు ప్రభుత్వ దవాఖానలో నాణ్యమైన వైద్యం అందాలని వారికి మారుమూల పట్టణానికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు అని పేద ప్రజల సౌకర్యర్థం నెల్లికుదురు మండల కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ను 30 పడకల దవాఖానగా అప్ గ్రేడ్ చేయాలని ,మరియు గూడూరు మండల కేంద్రంలో 30 పడకల దవాఖానను 50 పడకల దవాఖాన గా తీర్చిదిద్ది పేదలకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి వర్యులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు వినతి పత్రం అందజేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా “భూక్య మురళీ నాయక్.. దానికి సానుకూలంగా స్పందించినా మంత్రి వీలైనంత త్వరగా చేస్తామని హామీ ఇచ్చారు

# ప్రేమ వివాహం చేసుకున్నందుకు నాగలికి ఎద్దుల్లాగా కట్టి కర్రలతో కొడుతూ పొలం దున్నించి చితక బాదిన పెద్దలు

## ఆపై పాపపరిహారం అంటూ గుడిలోనూ చిత్రహింసలకు గురి చేసిన పెద్దలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 12**

ఒడిశా – రాయగడ జిల్లాలోని కంజమజ్జిరా గ్రామంలో ఓ యువకుడు, యువతి చాలాకాలంగా ప్రేమించుకొని.. పెద్దలను ఒప్పించి ఇటీవలే వివాహం చేసుకున్నారు అయితే ఈ వివాహానికి కొందరు ఊరి పెద్దలు అభ్యంతరం వ్యక్తం చేశారు గ్రామ ఆచారం ప్రకారం ఈ తరహా వివాహం అపచారమని చెబుతూ పెద్దలు ఈ శిక్షను విధించారు తొలుత వీళ్లతో పొలం దున్నిస్తూ హింసించి అనంతరం గుడికి తీసుకెళ్లి పాపపరిహారం పేరిట ప్రత్యేక పూజలు చేయించారు

# స్థానిక ఎన్నికలకు లైన్ క్లియర్

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

## మీఆర్డినెన్స్ తీసుక రావాలని కేబినెట్ నిర్ణయం

## స్థానిక సంస్థల్లో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం

**హైదరా బాద్ నివాస్ న్యూస్ జూలై 12**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ తీసుకు రావాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడంతో స్థానిక సంస్థల ఎన్ని కలకు లైన్ క్లియర్ అయినట్లయ్యింది. ఈ ఆర్డినెన్స్‌పై ఎవరు కోర్టును ఆశ్రయించకుంటే సెప్టెంబర్ నెలాఖరు లోగా గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు పూర్తయ్యే అవకాశాలున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నెల రోజుల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసి సెప్టెంబర్ నెలాఖరు వరకు ఎన్ని కలు పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వానికి గడువు విధించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీ కులగణన చేపట్టి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వ హణలో జాప్యం అవుతున్నది. కులగుణన చేపట్టి ఆయా కులాల లెక్క తేల్చిన ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బీసీ డెడికేషన్ కమిషన్‌ను నియ మించింది. ఆ కమిషన్ సూచన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వుషన్ కల్పించాలని నిర్ణయించి మార్చిలో అసెంబ్లీలో విద్య, ఉద్యోగాలకు ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు మరొక బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదం పొందారు. ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. అది ఆలస్యం అయ్యే సూచనలు ఉండడంతో 2018 పంచాయతీరాజ్ చట్టం సెక్షన్ 285 (ఏ)ను సవరించాలని నిర్ణయించింది. అలాగే ఎంపీ టీసీలు, సర్పంచ్ స్థానాలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలకు జిల్లా యూనిట్‌గా, జడ్పీ చైర్మన్ స్థానాలకు రాష్ట్ర యూనిట్‌గా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదం కోసం పంపించనున్నారు. గవర్నర్ ఆమోదం తెలిపితే ప్రభు త్వం ఈ రిజర్వేషన్లకు సంబంధించి జీవోను జారీ చేయనున్నది. ఈ జీవోను సవాల్ చేస్తూ ఎవరు కూడా కోర్టును ఆశ్రయించకుండా ఉండేందుకు ముందస్తుగా కోర్టులో కేవియట్ దాఖలు చేయాలని నిర్ణయించింది.




రిజర్వేషన్ల పెంపుతో పెరగనున్న బీసీల ప్రాతినిధ్యం

బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచడంతో స్థానిక సంస్థల్లో బీసీల ప్రాతినిధ్యం పెరగనున్నది. ఇప్పటి వరకు సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లకు మించ రాదు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు మాత్రం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పోనూ మిగతా బీసీలకు కల్పిస్తూ వస్తున్నారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 27 శాతం, ఎస్సీలకు 17 శాతం, 6 శాతం ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారు. జిల్లాలో 137 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, బీసీలకు 37 స్థానాలను కేటాయించారు. గ్రామ పంచాయతీలు 263 ఉండగా, 70 పంచాయతీల సర్పంచ్ స్థానాలను బీసీలకు కేటాయించారు. తక్కువ స్థానాలు కేటాయించడంతో విధి లేని పరిస్థితుల్లో ఆసక్తి గల బీసీలు జనరల్ స్థానాల్లో పోటీ చేసి గెలుపొందారు. బీసీలకు ఎంపీటీసీ స్థానాలను 37 కేటాయించినప్పటికీ, 76 స్థానాల్లో, సర్పంచ్ స్థానాలను 70 కేటాయించినప్పటికీ 144 స్థానాల్లో గెలుపొందారు. ప్రస్తుతం 42 శాతం ప్రకారం చూస్తే 13 జడ్పీటీసీ స్థానాల్లో బీసీలకు 5 నుంచి 6 స్థానాల వరకు, ఎంపీటీసీ స్థానాలు 57, సర్పంచ్ స్థానాలు 110 వరకు కేటాయించనున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు 70 శాతం వరకు పోతే, మిగతా 30 శాతం సీట్లను జనరల్‌కు కేటాయించనున్నారు. వాటిలో కూడా బీసీలు పోటీ చేసి తమ ప్రాతినిధ్యాన్ని పెంచుకునే అవకాశాలున్నాయి.

## క్యాబినెట్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసిన సూర్య రామ్ సూర్య భాయ్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 12

తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల మంత్రి సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజ సూర్య రామ్ హర్షం వ్యక్తం చేశారు. సూర్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రిజర్వేషన్ స్థానిక సంస్థల్లో అమలు చేస్తామని హామీ ఇవ్వడమైనది. హామీ మేరకు రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం చేయటం దేశ రాజకీయ చరిత్రలోనే చారిత్రాత్మకమైన నిర్ణయం అని అభివర్ణించారు. బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎల్ఐసిసిఅగ్ర నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

## అక్టోబర్ 13,14,15 తేదీల్లో 'అనంత'లో ఐద్వా రాష్ట్ర మహాసభలు



నివాస్ న్యూస్ ప్రతినిధి

అనంతపురం కలెక్టరేట్ : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 16వ రాష్ట్ర మహాసభలు అనంతపురం కేంద్రంగా అక్టోబర్ 13, 14, 15వ తేదీల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా శనివారం అనంతపురం ఎన్‌జిఒ హోంలో ఐద్వా రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి వి సావిత్రి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ సమాజంలో మహిళలపై హింస పెరిగిపోతోందన్నారు. ఈ క్రమంలో ఐద్వా రాష్ట్ర మహాసభలు అక్టోబర్ 13, 14, 15వ తేదీల్లో అనంతపురం నగరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభల్లో మూడు సంవత్సరాల ఉద్యమ సమీక్ష చేసుకోవడంతో పాటు నేడు ముందుకొచ్చిన పలు అంశాలపై చర్చిస్తామన్నారు. మహాసభల గొంతుకగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో మైక్రో ఫైనాన్స్ సమస్యలు, మద్యం సమస్యలు, కులాంతర వివాహితుల సమస్యలు, పసి బిడ్డలపై జరుగుతున్న దాడులు, ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాల అమలులో జాప్యం తదితర వాటిపై చర్చిస్తామన్నారు. మహాసభల విజయవంతానికి అందరూ సహాయ సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు, స్నేహలత నర్సింగ్ హోమ్ డాక్టర్ అరుణ, అధ్యక్షులు, లలితకళాపరిషత్ కార్యదర్శి పద్మజ, ఫ్యాట్రన్స్ గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వికె పద్మావతమ్మ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, ఫ్యాట్రన్స్ ఎస్‌వి సూపర్‌మార్కెట్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, రవికాంత్ రమణ, ప్రముఖ వైద్యులు ఎండ్లూరి ప్రభాకర్, బాలకుమారి, ప్రసూన, మాధవి, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రగతి తదితరులు పాల్గన్నారు.

## కాంగ్రెస్ నాయకుల వేధింపులు తట్టుకోలేక ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేష్ కుటుంబానికి అండగా ఉంటాం

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చుక్క రమేష్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేత . చుక్క రమేష్ చిత్రపటానికి పూలమాలదీసి నివాళులు అర్పించిన టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి - మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి , జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాజీ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి





ములుగు నివాస్ న్యూస్జూలై 12

కాంగ్రెస్ నాయకుల వేధింపులు తట్టుకోలేక ఉరి వేసుకునే ఆత్మహత్య చేసుకున్న చుక్కరమేష్ కుటుంబానికి అండగా ఉంటామని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగ జ్యోతి గ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గారు, మాజీ రెడ్కో చైర్మన్ వై. సతీష్ రెడ్డి గారు అన్నారు. ఈరోజు గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామానికి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేష్ కుటుంబాన్ని పరామర్శించి, 1,00,000/- లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, చుక్క రమేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు, చుక్క రమేష్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు సామి కొమ్ము రమేష్ రెడ్డి, గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, ఎటునాగారం మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, జిల్లా నాయకులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, అనుబంధ సంఘాలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యల సాధనకు ఐక్య పోరాటం

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి బ్యూరో : లోకో రన్నింగ్ స్టాఫ్ సమస్యల సాధనకు ఐక్యంగా పోరాడాలని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (ఎఐఎల్ఆర్ఎస్ఎ) సికింద్రాబాద్ డివిజన్-విజయవాడ బ్రాంచ్ 6వ ద్వైవార్షిక మహాసభ శనివారం విజయవాడలో జరిగింది. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం.. కార్మికవర్గం, ప్రజానీకంపై అనేక విధాలుగా భారాలు మోపుతోందన్నారు. రైల్వేలతో సహా అన్ని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ కార్పొరేట్ సంస్థలకు అధిక లాభాలు గడించడానికి తోడ్పడుతోందన్నారు. ప్రస్తుతం రైల్వేలో ఖాళీగా ఉన్న 3 లక్షల పోస్టులు భర్తీ చేయకుండా, ఉన్నవారిపై పని భారం, ముఖ్యంగా లోకో రన్నింగ్‌లో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేయడం లేదన్నారు. ఎఐఎల్ఆర్ఎస్ఎ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్ గురుమూర్తి మాట్లాడుతూ.. రైల్వే ప్రయాణికుల భద్రత కోసం లోకో సిబ్బందితో 8 గంటల కంటే అధికంగా పనిచేయించొద్దన్నారు. నూతనంగా ఏర్పడిన దక్షిణ కోస్తా రైల్వేజోన్ నేపథ్యంలో



విజయవాడ డిపోను యథాతథంగా కొనసాగించాలని కోరుతూ రైల్వే యాజమాన్యంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ మహాసభలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు వివిఎల్ నరసింహులు, ఎఐఎల్ఆర్ఎస్ఎ జాతీయ సహాయ కార్యదర్శి జివి లూ, ఎల్ఆర్ఎస్ఎ నాయకులు కె రామకృష్ణ, ఎం వెంకటేషన్, సుధీర్ మాట్లాడారు.

## పేదల ఇంట ధరల మంట

నివాస్ న్యూస్ ప్రతినిధి



కాకినాడ : ఏ కాలమైనా కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ఇవేం ధరలని ప్రశ్నిస్తే భారీ వర్షాలు, వరదలు, కొన్ని చోట్ల అనావృష్టితో కూరగాయల సాగు తగ్గిందని, ఉత్పత్తి పడిపోయిందనే సమాధానాలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి గత కొన్ని నెలలుగా ధరల బాదుడు మామూలుగా లేదు. పచ్చిమిర్చి, ఉల్లి, టమాటా, వంకాయ, బంగాళాదుంప తదితర కూరగాయల ధరలు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. దళారులకే లాభాలుకాకినాడ, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో సుమారు 35 వేల ఎకరాలలో కూరగాయల సాగు జరుగుతుంది. అయితే గత ఆరు నెలల నుంచి దిగుబడులు ఆశించిన స్థాయిలో వచ్చినప్పటికీ ధరలు తగ్గిపోయిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పంటల సాగు చేసిన రైతులు నష్టపోయారు. ప్రస్తుతం సాగు సీజన్ అంతగా లేదు. మరోవైపు వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో పంటలు దిగుబడి క్రమంగా తగ్గిపోతుంది. దీంతో ధరలు పెరుగుదల అనివార్యంగా మారింది. ఇతర ప్రాంతాల నుంచి దిగుబడులు తగ్గుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఇదే అదునుగా భావిస్తున్న దళారులు మాత్రం లాభాలను ఆర్జిస్తున్నారు. రైతులకు దక్కుతున్నది తక్కువ, దళారులు దండుకుంటున్నదే ఎక్కువగా ఉంటుంది. క్షేత్రస్థాయిలో వాస్తవ ధరలను పరిశీలిస్తూ ధరల నియంత్రణకు చర్యలు తీసుకోకపోవడంతో కొందరు వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామాన్యులకు చుక్కలుఏ ధరలు పెరిగినా మొదటి ప్రభావం పడేది సామాన్యుల పైనే. ఎక్కడైనా గాని అనేక కుటుంబాలు ధరల ప్రభావంతో విలవిలలాడుతున్నాయి. ప్రస్తుతం వాతావరణ మార్పులు, దిగుబడులు గణనీయంగా తగ్గిపోవడం వంటి కారణాలతో కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గత నెల రోజుల క్రితం వరకు బహిరంగ మార్కెట్లో సరైన ధరలు లేకపోవడంతో ఉద్యాన రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో దిగుబడులు లేక ఆందోళన చెందుతున్నారు. గత పది రోజుల నుంచి పోలిస్తే ప్రస్తుతం కూరగాయల ధరలు ఒక్కొక్కటి భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో వరదలు, భారీ వర్షాల వలన పంటలు మరింత దిగుబడి తగ్గే అవకాశం ఉండడంతో ఈ ధరలు ఇంకా ఎక్కువగా పెరగవచ్చునని వ్యాపారులు చెబుతున్నారు. ప్రధానంగా కొన్ని ధరలను పరిశీలిస్తే పచ్చిమిర్చి ఘాటు ఎక్కువైంది. కిలో పది రోజుల క్రితం రూ.40 ఉంటే ప్రస్తుతం రూ.100కి, టమోటా రూ.30 నుంచి 50, వంకాయలు రూ.40 నుంచి 80, బీర రూ.40 నుంచి 70కి, ఉల్లి రూ.25 నుంచి 40కి, అల్లం రూ.70 నుంచి 100కి, చిక్కుడు రూ.80 నుంచి 110కి, బీట్ రూట్ రూ.25 నుంచి 40కి, దొండ రూ.30 నుంచి 40కి, బీర రూ.30 నుంచి రూ.50కి పెరిగాయి. అలాగే కొత్తిమీర, క్యాప్సికం, బంగాళాదుంప, ఆనపకాయ గోరుచిక్కులు కాలీఫ్లవర్ ఇలా అన్ని ధరలు 50 నుంచి 100 శాతం పెరిగాయి. ఇప్పటికే బియ్యం, పప్పులు, ఆయిల్, గ్యాస్ తదితర ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులకు చుక్కలు చూపెడుతున్నాయి. అదే దారిలో కూరగాయల ధరలు పెరగడంతో మరిన్ని ఆర్థిక ఇబ్బందులు ఎక్కువయ్యాయి. కొరవడిన పర్యవేక్షణహోల్‌సేల్, రిటైల్ వ్యాపారుల మధ్యే భారీగా ధరల వ్యత్యాసం కనిపిస్తోంది. మధ్య దళారుల ప్రమేయం అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ధరలు భారీగా పెరుగుదలకు కారణం అవుతుంది. అయితే కొన్ని ధరలు పెరిగినప్పుడు మాత్రమే వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు సీన్‌లోకి వస్తున్నారు. రైతుకు పెట్టుబడి వ్యయం ఎంత, వారికి దక్కాల్సిన ధర ఎంత, హోల్‌సేల్ వ్యాపారులు రైతు దగ్గర ఎంతకు కొంటున్నారు. ఇవేవీ పట్టించుకోవడంలేదు. మరోవైపు రైతు బజార్లు పట్టణాలకే పరిమితమయ్యాయి. దీంతో వినియోగదారులకు భారంగా మారుతుంది. ఈ నేపథ్యంలో మండల కేంద్రాలు కొన్ని పంచాయతీల్లో సైతం రైతు బజార్లను ఏర్పాటు చేయాలని ప్రజల కోరుతున్నారు.

## బనకచర్లకు ఏదీ మార్గం?

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి బ్యూరో : బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చే విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆడుతున్న తొండాట అధికారవర్గాల్లో చర్చనీయాంశమవుతోంది. ఒకవైపు రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కారు ఉందని చెబుతూనే మరోవైపు తన ఆధీనంలోని వివిధ ఏజెన్సీలతో కేంద్రం పదేపదే కొర్రీలు వేయించడంపై అధికారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు సమర్థత, దాని వల్ల లాభనష్టాల విషయం ఎలా ఉన్నప్పటికీ, తామ భాగస్వామి ప్రభుత్వంతో కేంద్రం ఇలా వ్యవహరించడం గతంలో ఎన్నడూ లేదని సీనియర్ అధికారులు అంటున్నారు. ముందు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, ప్రత్యేకహోదాతో పాటు విభజన హామీల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సిపిఎంతో పాటు వామపక్షాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ అంశాలనేవి పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు గత ఏడాది కాలంగా బనకచర్ల ప్రాజెక్టుపై విస్తృత ప్రచారం చేస్తున్నా, అనూహ్యంగా కేంద్ర ప్రభుత్వం నుండి వరుసగా అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. కొద్దిరోజుల క్రితం కేంద్ర పర్యావరణ శాఖ అభ్యంతరాలు పెట్టగా, తాజాగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ డైరెక్టర్ మన్ను జి ఉపాధ్యాయ రాసిన లేఖలోని అంశాలపై అధికారుల్లో ఆసక్తి కర చర్చ సాగుతోంది. కేంద్ర ప్రభుత్వ పెద్దలకు తెలియకుండా ఇటువంటి లేఖలు, అభ్యంతరాలు వ్యక్తం కావని అంటున్నారు. దీంతో ఈ నెల 15, 16 తేదీలలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జరపనున్న ఢిల్లీ పర్యటనలో ఈ ప్రాజెక్టు అంశమే కీలకం కానుందని సమాచారం. పోలవరం రెండవ దశ పూర్తయితేనే బనకచర్లను చేపట్టాల్సిఉంటుందన్న పాజెక్టు అథారిటీ వాదన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఇప్పటికే వినిపిస్తున్న వరద జలాల వాదనను మరింత గట్టిగా వినిపించే అవకాశం ఉందని, దానికి సంబంధించిన గణాంకాలను అందించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ వాదనను పరిగణలోకి తీసుకుంటే రెండవ దశ దాకా ఆగవలసిన అవసరం లేదని అంటున్నారు. ఆ మేరకు కేంద్రానికి అందించడానికి వీలుగా పూర్తి వివరాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. అదే సమయంలో ప్రత్యామ్నాయాలపైన కసరత్తు చేస్తున్నారు.

అథారిటీ ఏం చెప్పింది?

'బనకచర్ల ప్రాజెక్టును చేపట్టాలంటే పోలవరం డిపిఆర్‌ను మార్చాలి. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం 41.14 మీటర్ల ఎత్తుకే (మొదటి దశ) నీటిని నిలువ చేసేలా అనుమతులు ఇచ్చింది. దీనిని 45.72 మీటర్ల ఎత్తుకు (రెండవ దశ) పెంచిన తరువాతే బనకచర్లకు నీటినితరలించాలి. ఆ మేరకు డిపిఆర్‌లో మార్పులు చేయాలి' అని పోలవరం ప్రాజెక్టు అథారిటీ డైరక్టర్ మన్ను జి. ఉపాధ్యాయ ఇటీవల కేంద్ర జలసంఘానికి లేఖ రాశారు.

అధికారులు ఏమంటున్నారు?

'పోలవరం ప్రాజెక్టు మొదటి దశే ఇంకా పూర్తి కాలేదు. రెండేళ్లలో పూర్తవుతుందని అనుకుంటున్నా ఖచ్చితంగా అవుతుందని చెప్పలేం. మొదటి దశ పూర్తయితేకాని, రెండవ దశకు అనుమతి అంశం ప్రస్తావనకు వస్తుంది. ఒకవేళ ఇప్పుడు అనుమతించినా ప్రాజెక్టు చేపట్టి, పునరావాసం పునర్నిర్మాణం ఇతర అంశాలన్నీ పూర్తి చేయాలంటే ఎప్పటి కవుతుందో చెప్పలేం. ఇది బనకచర్ల ప్రాజెక్టును సత్వరమే చేపట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధం. మరో మాటలో చెప్పాలంటే బనకచర్ల ప్రాజెక్టు ఉనికిలోకి రావడమే ప్రశ్నార్థకం అవుతుంది' అని నీటి పారుదల శాఖలోని




అధికారులతో పాటు, నిపుణులు అంటున్నారు.

ప్రత్యామ్నాయాలు లేవా..?

కేంద్ర ప్రభుత్వ వైఖరి నేపథ్యంలో కొన్ని ప్రత్యామ్నాయాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. తాటిపూడి లిఫ్టు కాలువలను పోలవరం కుడికాలువకు సమాంతరంగా విస్తరించడం వీటిలో ఒకటి. దీనివల్ల గ్రావిటీ ద్వారా నీటిని తరలించవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతున్న ప్పటికీ, ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని చెబుతున్నారు. గోదావరి జలాల వివాదాలను పరిష్కరించి అధికారికంగా నీటి పంపిణీ చేయడం మరో మార్గం. ఇది జరగాలంటే సాంకేతికంగా ఇప్పుడున్న ప్రాజెక్టులు, నిర్మాణంలో ఉన్నవి, గతంలో ప్రతిపాదించి అనుమతి పొందిన ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతులు తీసుకోవాలి. గోదావరి జలాలపై సాంకేతిక అధ్యయనం కూడా ఇంతవరకు జరగలేదు. ఒడిస్సా, ఛత్తీస్ఘర్ మధ్య వివాదాలను పరిష్కరించి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు పంపిణీ చేయడం అంత సులభం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వరద జలాలే లక్ష్యంగా

గోదావరిలో నికర జలాల అంశం ప్రస్తావించడంతో పాటు, వరద జలాలను మాత్రమే తాము వినియోగించుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రానికి చెప్పనున్నట్లు తెలిసింది. గోదావరినుండి 3వేల టిఎంసిల నీరు ప్రతి ఏడాది సముద్రంలో వృద్ధాగా కలుస్తుందని వివరించడంతో పాటు, దానికి సంబంధించిన పూర్తి స్థాయి గణాంకాలను అందించనున్నారు. పోలవరం దగ్గర లభ్యమయ్యే గోదావరి జలాలనేతాము వాడుకుంటామని, బనకచర్ల ప్రాజెక్టుకు 200 టింఎసిల నీరు మాత్రమే అవసరమవుతుందని సిఎం వివరించనున్నట్లు తెలసింది.

సిఎం పర్యటన ఇలా

15, 16 తేదీల్లో ముఖ్యమంత్రి ఢిల్లీలో జలశక్తిశాఖ మంత్రిని కలవనున్నారు. కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షా, ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వనీ వైష్ణవ్, సిఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి అయోగ్ సభ్యులు వికె సారస్వత్‌లో కలిసి పలు అంశాలపై చర్చించనున్నారు. 16వ తేదీన జలశక్తిశాక మంత్రి సిఆర్‌పాటిల్‌ను కలిసి బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం చెప్పనున్నారు. రెండు రోజుల పర్యటనలో పి.వి.నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సిఎం రెండోరోజు సిఐఐ నిర్వహించే బిజినెస్ సమ్మిట్‌కు హాజరవుతారు.

## పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణకాండను నిలిపేయాలి

నివాస్ న్యూస్ ప్రతినిధి

గుంటూరు : అమెరికా వెన్నుదన్నుతో పాలస్తీనాలోని గాజాతో సహా మొత్తం అన్ని ప్రాంతాలపై 20 నెలలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండలో సుమారు 60 వేల మంది పౌరులు మరణించారని, వీరిలో దాదాపు సగం మంది చిన్నారులు, మహిళలు ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. 'పశ్చిమాసియా పరిణామాలు భారత్‌పై ప్రభావం' అనే అంశంపై బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో శనివారం సదస్సు నిర్వహించారు. సదస్సుకు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎన్.భావన్నారాయణ అధ్యక్షత వహించగా కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దుర్మార్గమైన దాడి, ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య జరిగిన యుద్ధం వంటి పరిణామాల ఫలితంగా పశ్చిమాసియాలోని పరిణామాలు ఆందోళనకరంగా పరిణమించాయని అన్నారు. ప్రపంచ చమురు మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడిందని చెప్పారు. అమెరికాకు దీర్ఘకాలిక రాజకీయ, ఆర్థిక లక్ష్యాలు ఉన్నాయని, వాటిలో భాగంగానే అమెరికా తన రక్షణ రంగ ప్రయోజనాల కోసం ప్రపంచంలో యుద్ధాలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. అనేక దశాబ్దాలుగా భారత్ అవలంబించిన విదేశాంగ విధానాన్ని ప్రస్తుత కేంద్ర



ప్రభుత్వం పక్కన పడేసిందని, అమెరికా కనుసన్నల్లో మన విధానం ఉండటం దేశ ప్రయోజనాలకు హానికరమని చెప్పారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ అమానుష దాడిని వెంటనే నిలిపివేయాలని, భారత్ స్వతంత్రమైన విదేశాంగ విధానాన్ని భారత్ అనుసరించాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది. సదస్సులో వివిధ సంస్థలు, సంఘాల తరపున ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాలరావు, ప్రొఫెసర్ అంజిరెడ్డి, డాక్టర్ కొల్లా రాజమోహన్, వి.వి.కె.సురేష్, ఎన్.తాండవకృష్ణ, విశ్రాంత ఇంజినీర్ జి.వెంకట్రావు, జి.నాగేశ్వరరావు, ఎ.హరి, ఎన్.సదాశివరావు, అబ్దుల్ సలీం, కె.నళినీకాంత్, ఎమ్.ఎ.చిస్టీ, కె.శ్రీనివాస్, ఎమ్.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# మీ ప్రాణం మీ భద్రత .

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి సురక్షిత ప్రయాణం చేయాలి . ఎస్సై నాగమల్లేశ్వర రావు పిలుపు.

సింగరాయకొండ/, నివాస్ న్యూస్ ప్రతినిధి భద్రత నిబంధనలు పాటించకుండా రహదారి పై వాహనాలు నడపడం ప్రమాదకరమని మీ ప్రాణం మీ భద్రత అని టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వర రావు వాహన చోదకులకు హితవు చెప్పారు. శుక్రవారం టంగుటూరు కొండపి రోడ్డు లోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద వాహన తనిఖీలు చేపట్టి ద్విచక్ర వాహన చోదకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అవగాహన కల్పిస్తు ద్విచక్ర వాహన చోదకులు వాహనం నడిపే సమయం లో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రాణం విలువను తెలుసుకోవాలన్నారు. అంతే కాకుండా వాహనం నడిపే సమయం లో తప్పని సరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా చెల్లింపు రసీదు కలిగి ఉండాలని వాహన చోదకులకు అవగాహన కల్పించారు. సరయిన పత్రాలు చట్టపరమైన అవసరానికి మాత్రమే కాదు ప్రాణాల భద్రత కి కూడా ముఖ్యమయినవి గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితే చట్టమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనం నడిపే సమయం లో సెల్ ఫోన్ వాడడం అనర్థ దాయకమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన వంట టంగుటూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరు కొండేపి ఫ్లై ఓవర్ వద్ద ద్విచక్ర వాహనాలు తనిఖీ చేసి హెల్మెట్ పై అవగాహన కల్పించిన టంగుటూరు ఎస్.ఐ నాగమల్లేశ్వరరావులి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి. ఇది చట్టపరమైన అవసరం మాత్రమే కాదు, మీ భద్రతకు కూడా చాలా ముఖ్యం. హెల్మెట్ ధరించకపోతే జరిమానాలు విధించబడతాయి

ఇన్సూరెన్స్: మీ ద్విచక్ర వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరి. ఇది ప్రమాదాల



సమయంలో మీకు మరియు మీ వాహనానికి రక్షణ

లైసెన్స్ లేకుండా ద్విచక్ర వాహనం నడిపితే జరిమానాలు విధించబడతాయి.

ముఖ్యమైన సూచనలు:

డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్‌ను ఉపయోగించవద్దు. ట్రాఫిక్ నియమాలను పాటించండి. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండండి అని తెలిపిన టంగుటూరు ఎస్.ఐ నాగమల్లేశ్వరరావు.

# ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం.

ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన పాలకవర్గం గౌరవాధ్యక్షులుగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యవహరించనున్నారు. ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జనసేన పార్టీకి కేటాయించడంతో మడికి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకురాలు కొత్తపల్లి వెంకటలక్ష్మి ని చైర్ పర్సన్ గాను ఆలమూరు టిడిపి నాయకుడు కేతా రాంబాబు ఉపాధ్యక్షులుగాను నియమించారు. కమిటీ సభ్యులుగా ఆకుల రామాంజనేయులు, చింతలపూడి శ్రీనివాస్ కుమార్, దూలం మంగ లక్ష్మి, గాదె మంగా, కాలా సత్యవేణి, కొమ్ము దేవి, నామాల





సూర్యనారాయణ మూర్తి, రాయుడు నాగరామదుర్గ, టేకుమూడి సీతారామలక్ష్మి, తోరాటి సత్య కిషోర్, వెత్సా సుబ్బారావు, గుత్తుల నాగేశ్వరరావు, దండ శ్రీదేవి లను నియమించారు. అలాగే సభ్యులుగా మోదుకూరు పిఏసిఎస్ అధ్యక్షుడు, ఆలమూరు అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్, ఆలమూరు సర్పంచ్, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్ లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియమాకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సొసైటీ కార్యాలయం ను ప్రారంభించిన టీటీడీ ప్రచారమండలి అధ్యక్షులు డాక్టర్. మిరియాల వెంకటరమణయ్య..





వినుకొండ నివాస్ న్యూస్ ప్రతినిధి వినుకొండ :- జీవనజ్యోతి స్వచ్ఛంద సేవ సొసైటీ కార్యాలయాన్ని స్థానిక రైలు రైలు పేటలో టిటిడి ప్రచారం మండలి అధ్యక్షుడు డాక్టర్ మిర్యాల వెంకట రమణయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మందా వెంకటరావు మాట్లాడుతూ వినుకొండ లోని ప్రజానీకానికి మరియు పేద కళాకారులకు కృతజ్ఞతలు తెలుపుతూ మా సంస్థ భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో, సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే, మహాకవి గుర్రం జాషువా, నోబెల్ బహుమతి గ్రహీత మదర్ తెరిసా ఆశయాలతో ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని పేద కళాకారులకు ఆరోగ్యం సరిగా లేని కళాకారులకు, బడి పిల్లలకు సేవలు అందించడం మా సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆ విధంగా గత పది సంవత్సరాలుగా ఎన్నో సేవలు అందించి ప్రముఖుల ప్రశంసలు అందుకోవటం అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. ఇటీవల మార్చి నెలలో పాండిచ్చేరిలో మద్రాసు ప్రభుత్వం గుర్తించి గౌరవ డాక్టరేట్ ఉత్తమ సేవా అవార్డు అందించింది అన్నారు. ఈనెల 10 న గురుపూజోత్సవం సందర్భంగా విజయవాడలో సేవా సామ్రాట్ బిరుదు అందించడం మేము చేసిన సేవలను వివిధ రంగాలలో ఉన్న ప్రముఖులు గుర్తించి అవార్డులు అందించడం అదృష్టమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ రాష్ట్ర వైద్య మిత్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి, సంస్థ కార్యదర్శి సురభి దేవ సహాయం, యడ్లపల్లి రమణయ్య ,ధర్నాసి కోటి పాల్గొన్నారు.

# సురక్షితమైన తాగునీటిని అందించాలి

అమలాపురం :నివాస్ న్యూస్ ప్రతినిధి రుతుపవనాలు, వర్షాలు నేపథ్యంలో పైప్ లైన్లు లీకేజీలు కలుషిత నీటి సరఫరా పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తూ అన్ని విధాల ప్రజలకు సురక్షితమైన త్రాగు నీటిని సమృద్ధిగా అందించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ గ్రామీ ణ నీటి సరఫరా పారిశుధ్య విభాగ ఇంజినీర్లను ఆదేశిం చారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి వివిధ రకాలుగా పైప్ లైన్లు లీకేజీ మూలంగా కలుషిత తాగు నీరు సరఫరా చేయ కుండా మెలకువలు, కీటక జనత వ్యాధులు నియం త్రణ చర్యలు, సంక్షేమ వసతి గృహాలలో మరుగు దొడ్ల నిర్మాణం అంశాల పురోగతిపై సమీక్షించారు. . ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్ సిహెచ్ ఎన్‌వి. కృష్ణారెడ్డి, డివిజనల్ ఇంజినీర్లు రాంప్రసాద్, రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారికి చేయించుకున్నవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం లింగ నిర్ధారణ నిషేధత చట్టం - 1994 అమలుపై జిల్లా స్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సలహాకమిటీ సమావేశం జరిగింది.




# ఆరంజ్ అందాల మీనూ ని చూశారా!



తాజాగా మీనాక్షి చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆరంజ్ కలర్ ఔట్ ఫిట్‌లో మీనాక్షి చౌదరి నడుము ఒంపులు చూపిస్తూ నాభి అందాలతో మతి పోగొడుతోంది 'ఇచట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. మొదటి సినిమా కమర్షియల్‌గా నిరాశ పరచినా ఆ తర్వాత ఖిలాడి, హిట్ 2 సినిమాల్లోనూ ఆఫర్లు దక్కించుకోవడం ద్వారా టాలీవుడ్‌లో స్టార్‌డం దక్కించుకుంది. గత ఏడాది ఈ అమ్మడికి అత్యంత కీలకమైన సంవత్సరంగా చెప్పుకోవచ్చు. 2024 ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'గుంటూరు కారం' సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించిన విషయం తెల్సిందే. గుంటూరు కారం సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన ఆ తర్వాత వచ్చిన సినిమాలతో మీనాక్షి చౌదరికి మంచి గుర్తింపు లభించింది. ముఖ్యంగా ఏడాది చివర్లో వచ్చిన 'లక్కీ భాస్కర్' సినిమా భారీ విజయాన్ని తెచ్చి పెట్టింది. ఆ తర్వాత వచ్చిన మట్కా, మెకానిక్ రాకీ సినిమాలు సైతం మీనాక్షి చౌదరిని ప్రేక్షకులకు మరింత చేరువ చేశాయి. గత ఏడాది చేసిన సినిమాలన్నీ ఒక ఎత్తు అయితే 2025 సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మరో ఎత్తు. వెంకటేష్ తో కలిసి నటించిన మీనాక్షి చౌదరికి కెరీర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయం దక్కింది. రూ.300 కోట్ల వసూళ్లు సాధించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మీనాక్షి చౌదరి ఫుల్ బిజీ కాబోతుంది. యువ సామ్రాట్ ఇక మరింత జాగ్రత్తగా! సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో మీనూ పాత్రలో పోలీస్ ఆఫీసర్‌గా కనిపించి మెప్పించింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. సోషల్ మీడియాలోనూ ఈ అమ్మడి క్రేజ్ విపరీతంగా పెరిగింది. తాజాగా మీనాక్షి చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

# సాహో శ్రద్ధ రెబలిజం

ఇదిలా ఉంటే శ్రద్ధా కపూర్ హాలి ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత మ్యాగజైన్ కవర్ పేజీపై శ్రద్ధా లుక్ ఇప్పుడు యూత్ లో హాట్ టాపిగ్గా మారింది. తో దక్షిణాదికి పరిచయమైంది శ్రద్ధా కపూర్. ఈ బ్యూటీ అందచందాలు, డీసెంట్ పెర్ఫామెన్స్ యూత్ ని ఆకర్షించాయి. బాలీవుడ్ లో బిజీ నాయికగా కెరీర్ ని కొనసాగిస్తున్న శ్రద్ధా ఇటీవలే ఎన్టీఆర్ - హృతిక్ కాంబినేషన్ లో వస్తున్న ప్రత్యేక గీతంలో నర్తించేందుకు అంగీకరించిందని కథనాలొచ్చాయి. బన్ని పుష్ప 2 లో ఆఫర్ ని కాదనుకున్నా ఎన్టీఆర్ సినిమాపై ఆసక్తిని కనబరచడంపై ఫ్యాన్స్ లో చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే శ్రద్ధా కపూర్ హాలి ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత మ్యాగజైన్ కవర్ పేజీపై శ్రద్ధా లుక్ ఇప్పుడు యూత్ లో హాట్ టాపిగ్గా మారింది. శ్రద్ధా కపూర్ స్టైలిష్ , స్పైసీ అవతార్ లతో మతులు చెడగొట్టింది. అంతేకాదు శ్రద్ధా మునుపెన్నడూ కనిపించనంత రెబల్ గా కనిపించిందని యూత్ కామెంట్ చేస్తున్నారు. శ్రద్ధా కపూర్ స్టైల్ ఐకాన్‌గా చార్ట్‌లో గేమ్ ఛేంజర్ గా ఎదిగింది. ది నాడ్ ఫోటోషూట్ కోసం తెలుపు రంగు ఉన్నితో తయారు చేసిన టాప్‌ను ధరించిన శ్రద్ధా, ఆస్కార్ డి లా రెంటా అల్మారాల నుండి వన్-సైడ్ స్లీవ్‌లను ఎంపిక చేసుకుంది. తన లుక్‌ను బ్లాక్ లెదర్ షార్ట్స్ తో మ్యాచ్ చేసింది. మ్యాచింగ్ బ్లాక్ బూట్లు- చైన్ నెక్లెస్‌తో లుక్ ని యాక్సెసరైజ్ చేసింది. మినిమల్ మేకప్ శ్రద్ధాలో హాలి కంటెంట్ ని రెట్టింపు చేసింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. శ్రద్ధా కెరీర్ పరంగా పూర్తి బిజీగా ఉంది. ఈ భామ తదుపరి మడాక్ ఫిలింస్ ఫ్రాంఛైజీలో కొనసాగుతుంది. అలాగే క్రిష్ 4లోను నటించే



అవకాశం ఉందని కథనాలొచ్చాయి.

# మైల్ స్టోన్ సినిమాలకు రిస్క్ చేస్తున్న తండ్రీ కొడుకులు

గత కొన్ని సినిమాలుగా వరుస ఫ్లాపులతో సతమతమైన నాగ చైతన్యకు తండేల్ సినిమా ఇచ్చిన రిలీఫ్ అంతా ఇంతా కాదు. చందూ మొండేటి దర్శకత్వంలో నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. తండేల్ సక్సెస్ ఇచ్చిన జోష్ లో నాగ చైతన్య తన తర్వాతి సినిమాను విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. చైతన్య కెరీర్ లో 24వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా కూడా విరూపాక్ష లానే మిస్టిక్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతుండగా, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ లో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో రూపొందిస్తున్నారు. ప్రస్తుతం సెట్స్ పై ఉన్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, మీనాక్షి చౌదరి NC24లో హీరోయిన్ గా నటిస్తున్నారు. అయితే NC24 పూర్తయ్యాక చైతూ చేయబోయే సినిమా విషయంలో నాగ



చైతన్య తన తండ్రిని ఫాలో అవుతున్నట్టు తెలుస్తోంది. అవును నిజమే. కుబేర సినిమాతో బ్లాక్ బస్టర్ ను ఖాతాలో వేసుకున్న నాగార్జున, ఆగస్టులో కూలీ సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించబోతున్నారు. కానీ ఈ రెండు సినిమాల్లోనూ నాగార్జున హీరో కాదు, నా సామిరంగ తర్వాత నాగ్ సోలో హీరోగా మరో సినిమాను చేసింది లేదు. నాగ్ సోలో హీరోగా చేయనున్న తర్వాతి సినిమాకు తమిళ డైరెక్టర్ రా. కార్తీక్ దర్శకత్వం వహించనున్నారని ఇప్పటికే వార్తలొచ్చాయి. ఆల్రెడీ డిస్కషన్స్ జరిగాయని, ఆగస్టు లో నాగార్జున బర్త్ డే సందర్భంగా సినిమాను అనౌన్స్ చేస్తారని అంటున్నారు. అయితే ఇప్పుడు నాగ చైతన్య కూడా తన తర్వాతి సినిమా విషయంలో తండ్రి బాటలోనే వెళ్తున్నట్టు తెలుస్తోంది. NC24 పూర్తయ్యాక చైతూ ఓ తమిళ డైరెక్టర్ తో సినిమా చేయడానికి జత కడుతున్నారని తెలుస్తోంది.

నివాస్ న్యూస్

# కాక పుట్టించే బ్యూటీ క్రేజీ ఛాన్సులకు దూరంగా!



యంగ్ బ్యూటీ ఇవానా గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు 'లవ్ టుడే' సినిమాతో తెలుగు నాట బాగా ఫేమస్ అయింది. యంగ్ బ్యూటీ ఇవానా గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు 'లవ్ టుడే' సినిమాతో తెలుగు నాట బాగా ఫేమస్ అయింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీతో యువతకి బాగా రీచ్ అయింది. 'లవ్ టుడే' తమిళ అనువాద చిత్రమైనా సక్సెస్ ఆమెకు మంచి గుర్తింపును తీసుకొచ్చింది. దీంతో తెలుగులో మంచి కెరీర్ ఉంటుందని అంతా భావించారు. కానీ అమ్మడి కెరీర్ మాత్రం అలా సాగడం లేదు. 'లవ్ టుడే' తర్వాత తెలుగులో ఓ సినిమాకి సైన్ చేసింది. అదే 'సెల్ఫిష్'. దిల్ రాజు తమ్ముడు కుమారుడు అశిష్ రెడ్డి హీరోగా మొదలైన ప్రాజెక్ట్ ఇది. అయితే ఈసినిమా ప్రారంభమై చాలా కాలమవుతుంది. ఇంకా ఈ సినిమా సెట్స్ లోనే ఉంది. దిల్ రాజుసొంత నిర్మాణ సంస్థలోనే పట్టాలెక్కించిన చిత్రమిది. అయితే ఇదే సమయంలో రాజుగారు కొన్ని భారీ బడ్జెట్ చిత్రాలు కూడా పట్టా లెక్కించారు. దీంతో నిర్మాణ పరంగా ఇబ్బందులు తలెత్తడంతో సెల్ఫిష్ ని తాత్కాలికంగా వాయిదా వేసారు.